# యెహోషువ 12వ అధ్యాయము

## ఇశ్రాయేలీయులు స్వాధీనపరచుకొనిన రాజులు

1 ఇశ్రాయేలీయులు యొర్దానుకు తూర్పుగా అద్దరినున్న అర్నోనులోయ మొదలుకొని హెర్మోనుకొండ వరకు తూర్పునందలి
మైదానమంతటిలో హతముచేసి వారి దేశములను స్వాధీనపరచుకొనిన రాజులు ఎవరనగా 2 అమోరీయుల రాజైన సీహోను అతడు
హెష్బోనులో నివసించి, అర్నోను ఏటి తీరమునందలి అరోయేరు నుండి, అనగా ఆ యేటిలోయ నడుమనుండి గిలాదు అర్ధభాగమును
అమ్మోనీయులకు సరిహద్దుగానున్న యబ్బోకు ఏటిలోయవరకును, తూర్పుదిక్కున కిన్నెరెతు సముద్రము వరకును, తూర్పుదిక్కున బేత్యే
షిమోతు మార్గమున ఉప్పు సముద్రముగాన్ను 3అరాబా సముద్రము వరకును, దక్షిణదిక్కున పిస్గాకొండ చరియలదిగువనున్న మైదానము
వరకును ఏలినవాడు. 4 ఇశ్రాయేలీయులు బాషానురాజైన ఓగుదేశమును పట్టుకొనిరి. అతడు రెఫాయీయుల శేషములో నొకడు అతడు
అష్తారోతులోను ఎద్రెయిలోను నివసించి గెషూరీయుల యొక్కయు మాయకాతీయుల యొక్కయు సరిహద్దు వరకు బాషాను అంతటిలోను
సల్కాలోను 5 హెర్మోనులోను హెష్బోనురాజైన సీహోను సరిహద్దు వరకు గిలాదు అర్ధభాగములోను రాజ్యమేలినవాడు. 6 యెహోవా
సేవకుడైన మోషేయు ఇశ్రాయేలీయులును వారిని హతము చేసి, యెహోవా సేనకుడైన మోషే రూబేనీయులకును గాదీయులకును
మనష్షే అర్ధగోత్రపువారికిని స్వాస్థ్యముగా దాని నిచ్చెను.

**Joshua 12 :** ***The two kings conquered by Moses.*** 12:1 Now these *are* the kings of the land, which the children of Israel smote, and possessed their land on the other side Jordan toward the rising of the sun, from the river Arnon unto mount Hermon, and all the plain on the east: 12:2 Sihon king of the Amorites, who dwelt in Heshbon, *and* ruled from Aroer, which *is* upon the bank of the river Arnon, and from the middle of the river, and from half Gilead, even unto the river Jabbok, *which is* the border of the children of Ammon; 12:3 And from the plain to the sea of Chinneroth on the east, and unto the sea of the plain, *even* the salt sea on the east, the way to Beth-jeshimoth; and from the south, under Ashdoth-pisgah: 12:4 And the coast of Og king of Bashan, *which was* of the remnant of the giants, that dwelt at Ashtaroth and at Edrei, 12:5 And reigned in mount Hermon, and in Salcah, and in all Bashan, unto the border of the Geshurites and the Maachathites, and half Gilead, the border of Sihon king of Heshbon. 12:6 Them did Moses the servant of the LORD and the children of Israel smite: and Moses the servant of the LORD gave it *for* a possession unto the Reubenites, and the Gadites, and the half tribe of Manasseh.

## ఇశ్రాయేలీయులును యెహోషువ జయించిన దేశపురాజులు

7 యొర్దానుకు అద్దరిని , అనగా పడమటి దిక్కున లెబానోను లోయలోని బయల్గాదు మొదలుకొని శేయీరు వరకునుండు హాలాకు
కొండ వరకు యెహోషువయు ఇశ్రాయేలీయులును జయించిన దేశపురాజులు వీరు. యెహోషువ దానిని ఇశ్రాయేలీయులకు వారి
గోత్రముల వారి చొప్పున స్వాస్థ్యముగా ఇచ్చెను. 8 మన్యములోను లోయలోను షెఫేలా ప్రదేశములోను చరియల ప్రదేశములలోను
అరణ్యములోను దక్షిణదేశములోను ఉండిన హిత్తీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులను వారి
రాజులను ఇశ్రాయేలీయులు పట్టుకొనిరి. 9 వారెవరనగా యెరికో రాజు, బేతేలు నొద్దనున్న హాయి రాజు, 10 యెరూషలేము రాజు,
హెబ్రోను రాజు11 యర్మూతు రాజు, లాకీషు రాజు, 12 ఎగ్లోను రాజు, గెజెరు రాజు, 13 దెబీరు రాజు, గెదెరు రాజు, 14 హోర్మా
రాజు, అరాదు రాజు,15 లిబ్నా రాజు, అదుల్లాము రాజు, 16 మక్కేదా రాజు, బేతేలు రాజు, 17 తప్పూయ రాజు, హెపెరు రాజు,
18 ఆఫెకు రాజు, లష్షారోను రాజు,19 మాదోను రాజు, హాసోరు రాజు,20 షిమ్రోన్మెరోను రాజు, అక్షాపు రాజు,21 తానాకు రాజు,
మెగిద్దో రాజు, 22 కెదెషు రాజు. కర్మెలులో యొక్నెయాము రాజు, 23 దోరుమెట్టలలో దోరు రాజు, గిల్గాలులోని గోయీయుల రాజు,
24 తిర్సా రాజు, ఆ రాజులందరి సంఖ్య ముప్పది యొకటి.

***The kings whom Joshua smote.*** 12:7 And these *are* the kings of the country which Joshua and the children of Israel smote on this side Jordan on the west, from Baal-gad in the valley of Lebanon even unto the mount Halak, that goeth up to Seir; which Joshua gave unto the tribes of Israel *for* a possession according to their divisions; 12:8 In the mountains, and in the valleys, and in the plains, and in the springs, and in the wilderness, and in the south country; the Hittites, the Amorites, and the Canaanites, the Perizzites, the Hivites, and the Jebusites: 12:9 The king of Jericho, one; the king of Ai, which *is* beside Bethel, one; 12:10 The king of Jerusalem, one; the king of Hebron, one; 12:11 The king of Jarmuth, one; the king of Lachish, one; 12:12 The king of Eglon, one; the king of Gezer, one; 12:13 The king of Debir, one; the king of Geder, one; 12:14 The king of Hormah, one; the king of Arad, one; 12:15 The king of Libnah, one; the king of Adullam, one; 12:16 The king of Makkedah, one; the king of Bethel, one; 12:17 The king of Tappuah, one; the king of Hepher, one; 12:18 The king of Aphek, one; the king of Lasharon, one; 12:19 The king of Madon, one; the king of Hazor, one; 12:20 The king of Shimron-meron, one; the king of Achshaph, one; 12:21 The king of Taanach, one; the king of Megiddo, one; 12:22 The king of Kedesh, one; the king of Jokneam of Carmel, one;

12:23 The king of Dor in the coast of Dor, one; the king of the nations of Gilgal, one; 12:24 The king of Tirzah, one: all the kings thirty and one.